క్లుప్తంగా

ఘనంగా హోమం, అయ్యప్ప మెట్లపూజ



సుల్తానాబాద్: పట్టణంలోని సుగ్లాంపల్లి, నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ నిర్వహించారు. గురువారం రాత్రి జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ దంపతులు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. తాంత్రిక పూజా విధానం వినోద్‌కుమార్, పూజారి కావేటి పరమేశ్వర్ నిర్వహించారు. గురుస్వాములు మురళి, మహేందర్, మాటేటి శ్రీనివాస్, రాంనారాయణ, లెక్కల గంగాధర్, టీకే తిరుపతి, పిడుగు పోశాలు, శాంతయ్య పాల్గొన్నారు.

భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఎంపిక



ఎన్నికైన విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు హన్విత, చంద్రకారి లయవర్ధిని, కార్తీక్ హరిణి జిల్లాస్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో ప్రతిభ చూపారని కరస్పాండెంట్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. వీరిని కరస్పాండెంట్‌తో పాటు రజనీ, శ్రీనివాస్, సృజన, శాంత, లక్ష్మి అభినందించారు.

ప్రశ్నించే గొంతు నొక్కేందుకే అరెస్టులు



మాట్లాడుతున్న నాయకులు

జూలపల్లి: రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అరెస్టులతో ఆపలేరని, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అరెస్టు అక్రమమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. జూలపల్లిలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలను, ప్రశ్నించే గొంతులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. తోటి సహచర ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టును ఖండించినందుకు ఎమ్మెల్యే హరీశ్‌రావును అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నాయకులు పొలగాని సతీశ్, అబ్బుమియా, గంగిపెల్లి శ్రీనివాస్, రమేశ్, మల్లెత్తుల కనుకయ్య, సాయి, తాజోద్దీన్, అసిఫ్ ఉన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం

యైటింక్లయిన్‌కాలనీ: స్థానిక శ్రీవాణి పాఠశాలలో గురువారం గోదావరిఖనికి చెందిన శ్రీకాంత్ దంత వైద్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యులు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, స్థానిక ప్రజలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. దంత వైద్యులు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదిగలు ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న గుండ థామస్

సుల్తానాబాద్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగలందరూ ఐక్యంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, మండల ఇన్‌చార్జి గుండ థామస్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 22న సుల్తానాబాద్ మండలం, పట్టణం కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు అసెంబ్లీలో బిల్లు పెట్టేవరకు ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిరిసిల్ల శంకర్, తాండ్ర అంజయ్య, సంకెనపల్లి లక్ష్మణ్, అట్లూరి గంగారం, మాతంగి రాజమల్లు, పోగుల తిరుపతి, కనకం శంకర్ పాల్గొన్నారు.

మండలంలో రూ.14కోట్ల రుణమాఫీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని 13 గ్రామాల్లో 1,180 మంది రైతులకు రూ.14.13 కోట్ల రుణమాఫీ జరిగిందని గురువారం మండల వ్యవసాయాధికారి సతీశ్ పేర్కొన్నారు.

ప్రపంచ మృత్తికా దినోత్సవం



ధర్మారం: రైతు పొలంలో మట్టి నమూనాలు సేకరిస్తున్న ఏఈవోలు



పాలకుర్తి: అవగాహన కల్పిస్తున్న ఏఈవో శశిధర్



యైటింక్లయిన్‌కాలనీ: సాయిల్ హెల్త్‌కార్డులు అందజేస్తున్న అధికారులు

ధర్మారం: భూసార పరీక్షల అనుగుణంగా పంటలు సాగుచేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని అన్ని రైతువేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏఈవోలు వినీత్, సతీశ్, అజీజ్‌ఖాన్, కొక్కుల శివకృష్ణ పాల్గొన్నారు.

పాలకుర్తి: రైతులు నేలల స్వభావాన్ని బట్టి పంట సాగుచేసుకోవాలని, ప్రకృతి సేద్యం దిశగా ముందుకు సాగాలని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గ్రామాల్లో ఏఈవోలు క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. ఏఈవోలు శశిధర్, యోజన పాల్గొన్నారు.

రామగుండం: మండల కేంద్రంలోని రైతుభవన్‌లో రైతులకు వివిధ అంశాలపై అంతర్గాం మండల వ్యవసాయాధికారి సతీశ్ ప్రొజెక్టర్‌పై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి హరీశ్ హాజరయ్యారు.

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి, ముత్తారం, మైదంబండ రైతువేదికల్లో గురువారం ప్రపంచ మృత్తికల దినోత్సవం నిర్వహించారు. నేల ఆరోగ్యం, మట్టి నమూనాల సేకరణ పరీక్ష విధానంపై మండల వ్యవసాయాధికారి అనూష అవగాహన కల్పించారు. ఏఈవోలు మనీషా, హారిక, శ్రీలేఖ పాల్గొన్నారు.

సాయిల్ హెల్త్‌కార్డులు అందజేత

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరులో గురువారం ప్రపంచ మృత్తికా దినోత్సవం నిర్వహించారు. అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. ఏడీఏ కాంతరావు, సైంటిస్ట్ శ్రీధర్, రామగుండం మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాశ్, డివిజన్ కార్పొరేటర్ అంజలీదేవి పాల్గొన్నారు.

ఉపాధిహామీ ప్రణాళిక ఖరారు

- రూ.12.75కోట్ల బడ్జెట్‌కు ప్రతిపాదన
- ఎలిగేడు మండలంలో 635 పనుల గుర్తింపు



ఉపాధిహామీ గ్రామసభలో పాల్గొన్న అధికారులు, కూలీలు (ఫైల్)

ఎలిగేడు: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని కూలీల వలసలు నిరోధించేందుకు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకానికి సంబంధించి 2025–26 ఆర్థిక సంవత్సరానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఆయా గ్రామాల్లో ఈఏడాది అక్టోబర్2 నుంచి నవంబర్ 25వరకు గ్రామసభలు నిర్వహించి పనులు గుర్తించారు. కూలీల నుంచి వచ్చిన డిమాండ్ ఆధారంగా పనుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు.

రూ.12.75కోట్ల బడ్జెట్ ప్రతిపాదన..

ఎలిగేడు మండలంలో ఉపాధిహామీ కూలీలకు 1,09,410 పనిదినాలను ఖరారు చేశారు. ప్రస్తుతం 2415 మంది పనిచేసే కూలీలు ఉన్నారు. వీరిందరికీ 100రోజులు పని కల్పించాలనే లక్ష్యంతో ఈ పని దినాలను నిర్ణయించారు. అక్టోబర్ 2 నుంచి నవంబర్ 25 వరకు నిర్వహించిన గ్రామసభల్లో గుర్తించిన 635 పనులను పూర్తి చేసేందుకు రూ.12.75కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. ఆమోదం కోసం బడ్జెట్ ప్రతిపాదనలు పంపించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రతిపాదనలు రూపొందించాం



వచ్చే ఏడాదికి సంబంధించిన ఉపాధిహామీ పనిదినాల ప్రతిపాదనను కేంద్రానికి నివేదిస్తాం. కేటాయించిన బడ్జెట్ ప్రకారం పనులు జరుగుతాయి. శాశ్వత ప్రయోజనం కలిగే పనులను గ్రామసభల్లో గుర్తించి ప్రతిపాదించాం. కూలీలు చేస్తున్న పనిదినాల ఆధారంగా కొత్తగా పనిదినాలకు ప్రతిపాదనలు రూపొందించాం.

– సదానందం, ఏపీవో, ఉపాధిహామీ పథకం, ఎలిగేడు

సీఎస్పీలో పదోన్నతి పత్రాలు అందజేత

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం–1 పరిధిలోని జీడీకే–1 సీహెచ్‌పీలో కార్మికులకు పదోన్నతి పత్రాలను గురువారం అందజేశారు. సీహెచ్‌పీ ఇన్‌చార్జి దాసరి శ్రీనివాస్, హరీశ్‌కుమార్, యూనియన్ నాయకులు బండి మల్లేశ్, ఎస్.వెంకటరెడ్డి, బుడిమె సమ్మయ్య, రఘుపతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల అరెస్ట్ అప్రజాస్వామికం

గోదావరిఖని: బీఆర్‌ఎస్ నేతలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం ఆయన ఒక ప్రకటనలో అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు పెట్టారన్నారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నాయకులపై దుర్మార్గంగా ప్రవర్తించారని ఆరోపించారు. ప్రజాస్వామ్యపాలన అని డబ్బా కొడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి రాక్షసపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. అక్రమ కేసులు పెడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర సమాజమే తగిన బుద్ధి చెప్తుందన్నారు. అన్యాయంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ముత్తారం: మండలంలోని మచ్చుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం పూర్వ విద్యార్థులు ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉత్తురి సాయినాథ్ వర్ధంతి సందర్భంగా స్టీల్ ప్లేట్లు అందజేశారు. మాజీ సర్పంచులు మేడగోని సతీశ్, పద్మ ఆనంద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



గోదావరిఖని: పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

గోదావరిఖని: ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల7న నిర్వహించే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఎం.కొమరయ్య, మల్లేశం, మేకల సతీశ్, సమ్మయ్య, సంపత్, భూమయ్య, ఎం.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటోల బంద్ విజయవంతం చేయండి

మంథని: రాష్ట్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జరిగే ఆటో బంద్ కార్యక్రమం విజయవంతం చేయాలని మంథని మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు జంజర్ల రమేశ్ తెలిపారు. గురువారం మంథనిలో ఆటోల బంద్ పోస్టర్‌ను మైత్రి ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు, జేఏసీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి గడిపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు చాలా వరకు నష్టపోయారన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



జ్యోతినగర్: అయ్యప్ప మండలకాల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప మాలధారణ స్వాములు ఇరుముడితో గురువారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్ వైకుంఠపురం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మండలకాల దీక్ష పూర్తి చేసిన స్వాములకు ఈ ఏడాది తొలి ఇరుముడిని అర్చకులు శ్రీరాంపల్లి వామన శర్మ కట్టారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి అయ్యప్పస్వామి మండలకాల మాల ధరించి దీక్ష ప్రారంభించారు. దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు చంద్ర గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడితో శబరిమలకు బయలుదేరి వెళ్లారు. సంపత్‌రావు, ప్రభాకర్ గురుస్వామి, శేషు గురుస్వామి, కార్తీక్‌స్వామి, కృష్ణ ఉన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపివేయాలి

ఓదెల: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపివేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాత రాకేశ్ కోరారు. ఓదెలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మాన్ని కాపాడటం కోసం ప్రతీఒక్కరు పోరాడాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

• రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో

గోదావరిఖనిటౌన్: స్థానిక మార్కండేయకాలనీలోని రెయిన్‌బో పాఠశాలలో గురువారం సైన్స్ ఎక్స్‌పో ప్రోగ్రాం నిర్వహించారు. ఈశ్వరకృప వృద్ధాశ్రమ నిర్వాహకుడు పీటీ స్వామి ఈ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు చేసిన వివిధ ప్రయోగ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ పీఎస్ అమరేందర్, నాయకులు దామెర శంకర్, మంథని సంపత్, వరుమని వర్షిణి పాల్గొన్నారు.

• వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీలకుంట, పొత్కపల్లి గ్రామాల్లో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు.

• సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పూర్తి

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు 13 గ్రామ పంచాయతీల్లో చేసిన సమగ్ర ఆర్థిక, ఉపాధి, కుల, సామాజిక సర్వే వివరాల కంప్యూటరీకరణ పూర్తయింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్లతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లలో ప్రైవేటు ఆపరేటర్లతో ఎంట్రీ చేశారు. మొత్తం 10,442 కుటుంబాల వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ చేశారు. సమగ్ర సర్వే వివరాలు తప్పులు లేకుండా కంప్యూటరీకరణ చేసినట్లు ఎంపీవో అనిల్‌రెడ్డి పేర్కొన్నారు.

• యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మతిన్

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన అబ్దుల్ మతిన్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ ఆయనను సన్మానించారు. యువజన కాంగ్రెస్ సుల్తానాబాద్ మండల మాజీ అధ్యక్షుడు బొంగోని అనిల్, వర ప్రశాంత్ ఉన్నారు.

• జిల్లా కాంట్రాక్టు కార్మికులపై పట్టింపు లేదు

జ్యోతినగర్: సంఘటిత, అసంఘటిత రంగంలోని విధులు నిర్వహించే కాంట్రాక్టు కార్మికులపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదని జిల్లా మల్టీపుల్ కాంట్రాక్టు మజ్దూర్ యూనియన్ కార్యనిర్వహణ అధ్యక్షుడు ఇజ్జగిరి భూమయ్య గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం సభలో కార్మికుల సమస్యలపై, పెండింగ్‌లో ఉన్న జీవోలు విడుదల చేసినా.. గెజిట్‌కు నోచుకోని విషయంపై ప్రజాప్రతినిధులు ప్రస్తావించకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు.

• యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అజయ్

సుల్తానాబాద్: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని కాట్నపల్లికి చెందిన ఒర్రె అజయ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే విజయరమణారావును గురువారం అజయ్ సుల్తానాబాద్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకోగా ఎమ్మెల్యే అతడిని సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మండల మాజీ అధ్యక్షులు ధనమనేని ఆనందరావు, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, ఓదెల మండల అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, రాజమల్లు ఉన్నారు.

• నూతన కెమెరాలపై ఫొటోగ్రఫీ వర్క్‌షాప్

గోదావరిఖనిటౌన్: రామగుండం, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, అంతర్గాం ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు సంయుక్తంగా ఫ్యూజీ ఫిల్మ్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక సాయిలీల బాంకెట్ హాల్‌లో ఆర్ట్ ఆఫ్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీపై గురువారం అవగాహన కల్పించారు. ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఫ్యూజీ ఫిల్మ్ కంపెనీ మెంటర్ ఎస్‌కే హుస్సేన్ నూతన కెమెరాలు, బిజినెస్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు.

మంత్రి ప్రత్యేక కృషితో మంథనికి నిధుల వరద

మంథని: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితోనే మంథని ప్రాంత అభివృద్ధికి నిధులు వరదలా వస్తున్నాయని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సీఎం సభ విజయవంతం చేసినందుకు ప్రజలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

పంటపొలాలకు రహదారి నిర్మాణం



పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు రహదారి పనులు గురువారం మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ ప్రారంభించారు. పంట పొలాలకు దారి లేకపోవడంతో ఇటీవల ఎమ్మెల్యే విజయరమణారావుకు రైతులు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రహదారి నిర్మించాలని ఆదేశించారు. రహదారి లేక ఇబ్బందులు పడ్డ రైతులు పనులు ప్రారంభం కావడంతో ఎమ్మెల్యేకు, మాజీ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు యాదగిరి, సునీల్‌రావు, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, కిరణ్, ఉమ్మయ్య పాల్గొన్నారు.



రామగుండం: అన్ని ప్రాంతాల్లో కోతుల బెడద తీవ్రస్థాయికి చేరడంతో ఎవరి ఇంటి రక్షణకు వారే బాధ్యులు అనే చందంగా రైల్వేశాఖ తయారైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే క్వార్టర్లకు రక్షణ చర్యలు చేపట్టి కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని ఎంతోమంది ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు రైల్వే ఉద్యోగులు తమ క్వార్టర్లలోకి కోతులు చొరబడకుండా వరండా చుట్టూ జీఐ వైరు తీగతో కట్టుకోగా, మరికొంత మంది ఉద్యోగులు ఐరన్ జాలీ గ్రిల్స్ వెల్డింగ్‌తో పటిష్టంగా బిగించుకుంటున్నారు. రైల్వే శాఖ అధికారులు పట్టించుకోవాలని అధికారులు విన్నవిస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

గట్టయ్యకు సింగరేణి సీఎండీ పరామర్శ



గోదావరిఖని: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మాజీ అధ్యక్షుడు వై.గట్టయ్యను సంస్థ సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం గురువారం పరామర్శించారు. గట్టయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయన వెంట రామగుండం రీజియన్‌కు చెందిన జీఎంలు ఉన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



పరామర్శిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: జీడీకే–7 ఎల్‌ఈపీ ఇన్‌చార్జి మేనేజర్ సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య గురువారం పరామర్శించారు. యైటింక్లయిన్‌కాలనీలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిశారు. అతని మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జీఎం వెంట ప్రాజెక్టు అధికారి మధుసూదన్, నెహ్రూ, రక్షణ అధికారి సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ ఉన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ, సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించాలని బీఆర్‌ఎస్వీ గురుకుల బడిబాట జిల్లా ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురుకుల బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం, పాలకుర్తి మండల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఎస్సీ బాలుర వసతి గృహం, పద్మావతి కాలనీలోని ఎస్సీ బాలికల వసతి గృహం, సప్తగిరికాలనీలోని బీసీ బాలికల వసతి గృహం, పాలకుర్తి మండలం జయ్యారం ఎస్సీ బాలల వసతి గృహాలను పరిశీలించామని తెలిపారు. వసతి గృహాల్లో బాత్రూమ్‌లకు డోర్లు లేవని, పరిసరాలు అపరిశుభ్రంగా పిచ్చిమొక్కలతో నిండి ఉన్నాయన్నారు. విద్యార్థులకు దుప్పట్లు అరకొరగా ఉన్నాయని, మెనూ ప్రకారం వంటలు చేయడం లేదని ఆరోపించారు. రామగుండం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, పాలకుర్తి మండలం పుట్నూరు కస్తూరిబాగాంధీ బాలికల వసతిగృహ పరిశీలనకు అనుమతించలేదని ఆయన వాపోయారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటూ గురుకుల బాట కార్యక్రమం ద్వారా వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ, నాయకులు వలియోద్దీన్, ఉప్పు శివకుమార్‌పటేల్, నాయిని అన్వేష్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మోహన్

రామగుండం: విద్యార్థులు ఎలా చదువుతున్నారనే విషయం ఎప్పటికప్పుడు పేరెంట్స్‌కు తెలియడానికే పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేశామని రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మరో మూడునెలల్లో ఇంటర్ పరీక్షలు రానున్న నేపథ్యంలో 90రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతీరోజు కళాశాలకు రావడంతో పాటు ఇంటివద్ద ఎక్కువ సమయం చదువుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీమానస్–మాదకద్రవ్య నిర్మూలన విషయాలను పేరెంట్స్‌కు సమగ్రంగా వివరించారు. అధ్యాపకులు సరళ, మొగిలయ్య, మురళీమోహన్, రామకృష్ణ, శ్రావణి, స్వరూపరాణి, శ్రీనివాస్, శ్రీకాంత్, ఉమ, శ్వేత, రషీద్ పాల్గొన్నారు.

యువవికాస సభ విజయవంతం

మంథని: పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాస సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన మండల, మున్సిపల్, అన్ని గ్రామాల ముఖ్య నాయకులకు, రైతులకు కాంగ్రెస్ నాయకుడు అయిలి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో మంథనిలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఉన్నారు.